సీకేఎం హాస్పిటల్ సందర్శించిన ప్రత్యేక కమిటీ

సీకేఎం హాస్పిటల్‌లో వార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేక బృందం సభ్యులు

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 20: గిర్మాజీపేటలోని సీకేఎం హాస్పిటల్‌ను ఆరుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక కమిటీ శుక్రవారం సందర్శించింది. తెలంగాణ రాష్ట్ర వైద్య, సేవల, మౌలిక వసతుల కల్పన సంస్థ ఈఈ కే ప్రసాద్, రోడ్లు, భవనాల శాఖ ఈఈ కే.జితేందర్‌రెడ్డి, పబ్లిక్ హెల్త్ విభాగం ఈఈ రాజ్‌కుమార్, వరంగల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు, సీకేఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, నీటిపారుదలశాఖ ఈఈ సునీతతో కూడిన బృందం వచ్చింది. హాస్పిటల్ అవసరాలు గుర్తించి, అంచనాల వ్యయాల రూపకల్పనకు అవసరమైన సమాచారం తీసుకున్నారు. ఓపీ రిజిస్ట్రేషన్ కేంద్రాల సంఖ్య పెంచడం, స్కానింగ్ యంత్రాలకు ప్రత్యేక విభాగం, నమూనాల సేకరణ కేంద్రం, ల్యాబ్ ఏర్పాటుతో పాటు శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరిచేందుకు చేపట్టాల్సిన నిర్మాణాలను పరిశీలించారు. తాగునీటికి శాశ్వత చర్యలు చేపట్టనున్నారు. హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి బృంద సభ్యులకు అవసరమైన సమాచారాన్ని అందించి, సమస్యలను వివరించారు. కలెక్టర్ కోరినట్లుగానే డిసెంబర్ 23వ తేదీ నాటికి నివేదికను సమర్పించనున్నట్లు కమిటీ బృందంలోని ఇంజినీరింగ్, వైద్యాధికారులు తెలిపారు.

డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలి

ఈశ్వరి రైస్ మిల్లులో వడ్లను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

గీసుగొండ, డిసెంబర్ 20: వడ్లు అమ్మిన రైతులకు వెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ప్రగతి ఇండస్ట్రియల్ ఏరియాలో రెండు రైస్‌మిల్లులను ఆమె శుక్రవారం సివిల్ సప్లయ్ అధికారులతో కలిసి పరిశీలించారు. మణికంఠ రైస్ ఇండస్ట్రీస్‌కు 22,370 క్వింటాళ్లు, ఈశ్వరీ రైస్ ఇండస్ట్రీస్‌కు 11వేల క్వింటాళ్ల వడ్లను కొనుగోలు కేంద్రాలను నుంచి తరలించినట్లు తెలిపారు. తహసీల్దార్ రియాజుద్దీన్, సివిల్ సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో వేగం పెంచాలి

గీసుగొండ: ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో వేగం పెంచాలని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మండలంలోని మరియపురంలో ఇంటింటా సర్వేను శుక్రవారం పరిశీలించిన ఆమె మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇళ్లకు వెళ్లి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. కొన్ని గ్రామాల్లో సర్వే అలసత్వంపై అధికారులను అడిగి తెలుసుకొని, మండల స్థాయి అధికారులు పర్యటించి కార్యదర్శులు సర్వేలో వేగం పెంచేలా చూడాలన్నారు. తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపీవో ప్రభాకర్, ఆర్ఐ సాంబయ్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE SPL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS UNDER PCR ACT-CUM-II Addl. JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA

O.S.NO. 1093 Of 2024

Between:-
1. Etta Bhavani,
2. Marri Neeraja
3. Kasarla Rajini
... Petitioners/Plaintiffs

And

1. The District Educational Officer, Hanumakonda
2. The Account General, (A & E) Telangana state, Hyderabad
3. The Commissioner & Directorate of School Education, Hyderabad
4. The State of Telangana through District Collector, Hanumakonda.
5. To whom so ever it may concern
...Respondents/Defendants

To
R-5: -To Whom so ever it may concern.

NOTICE

Whereas the above-named plaintiffs have filed a suit for declaring them as legal heirs to the deceased **Iytha Martha, W/o Kasarla Veera Reddy**. If any person/persons have any objection, may file their objections in writing before the above-mentioned Hon'ble court on **10-01-2025 at 10.30 a.m.** either personally or through an Advocate withdue objections.

If nobody appears before the said court on the above-said date the plaintiffs will be declared as legal heirs as prayed for, deeming as nobody will have objections in this regard.

//BY ORDER OF THE COURT//
Sd/- **K. KRUPAKAR RAO,**
Advocate - Ph.No.9849570578.
H. No. 2-8-665, Excise Colony,
Hanamkonda, Enrl. No. TS/351/1991

కొత్తూరు పాఠశాలలో సావనీర్ ఆవిష్కరణ

రాయపర్తి, డిసెంబర్ 20: మండలంలోని కొత్తూరు జడ్పీ హైస్కూల్‌లో పాఠశాల స్వర్ణోత్సవాల నేపథ్యంలో పాఠశాల 50ఏండ్ల చరిత్ర ముద్రించిన సావనీర్‌ను శుక్రవారం పూర్వ విద్యార్థులు, ఇన్‌చార్జి ఎంఈవో నోముల రంగయ్యతో కలసి స్థానికంగా ఆవిష్కరించారు. ఎంఈవో, పూర్వ విద్యార్థి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నోముల రంగయ్య మాట్లాడారు. 50 ఏళ్లలో పాఠశాలలో చదువుకున్న అనేక మంది విద్యార్థులు దేశ విదేశాల్లో అనేక రంగాల్లో రాణిస్తున్నట్లు చెప్పారు. పూర్వ విద్యార్థి రావిపాటి వేణు సొంతంగా ఖర్చు చేసి సావనీర్ ముద్రించినట్లు తెలిపారు. పాఠశాల స్థాపితం నుంచి ప్రస్తుత విద్యా సంవత్సరం వరకు జరిగిన ఘటనలు గుర్తుచేసుకున్నారు. పూర్వ విద్యార్థులు కందికట్ల స్వామి, మందాడి సుదర్శన్‌రెడ్డి, నాళ్లం శంకరయ్య, కందికట్ల రాజయ్య, దొమ్మాటి సుభాష్, పాలెపు శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

DOCUMENT MISSING
I MOHAMMAD RAJIYA @ RAJIYA, W/o. LATE: RAJAK.R/o. H.No. 5-02, THORRUR VILLAGE, PALAKURTHY MANDAL, JANGAON DIST. My Original Registered Open plot 95.05 Sq.yds **Doc.No. . 1206/2010, Dt: 22-05-2010 SRO KODAKANDLA** is Missing While i was travelling from Palakurthy to Thorrur I am unable to trace. So can found it Please **Call 8886846370.**

LOSS OF PASSPORT
I, VANGALA RAMYA PRATYUSHA D/o. VENKATA NARENDRA KUMAR VANGALA , H.No. 2-7-439, Excise colony, Hanmakonda, Hanamakonda dist. I Lost my **passport, vide passport No. R3122529, issued on 4-10-2017, valid upto 3-10-2027,** at my above house, and not tracedout till today. If anyone see my Passport pl inform
Cell : 9908363452.

PLOTS FOR SALE
★**80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని** గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్ఈడీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్రః 8109994456.
NT-326623

PLOTS FOR SALE
★**Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్,** కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన కేటీఆర్

- ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్
- ఫార్ములా ఈ-రేస్‌పై అసెంబ్లీలో చర్చకు భయమెందుకు?
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, డిసెంబర్ 20: మాజీ మంత్రి కేటీఆర్ అహర్నిషలు కష్టపడి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఐటీతోపాటు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారని తెలిపారు. ఫార్ములా ఈ-రేస్‌ను కేటీఆర్ హైదరాబాద్‌కు తీసుకవచ్చి రాష్ట్ర ఖ్యాతిని పెంచారని తెలిపారు. ఆయనపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి కేటీఆర్‌పై అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపాలని చూస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలపై అక్రమంగా కేసులు పెట్టి జైల్లో పెట్టాలనే కుట్రతో కాంగ్రెస్ పరిపాలన చేస్తోందని విమర్శించారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి, కుట్ర రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. ఫార్ములా ఈ-రేస్‌పై ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని, దీంతో రాష్ట్ర ప్రతిష్టకు భంగం కలుగుతుందన్నారు. ఇందులో అవినీతి జరగలేదని స్వయంగా కాంగ్రెస్ మంత్రి చెబుతున్నారని, ఈ కేసు ఏసీబీకి ఎలా వర్తిస్తుందో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ-రేస్ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి అని, కుట్ర పూరితంగా, కక్షతో అక్రమ కేసులు పెట్టినా న్యాయపరంగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిల్లర పంచాయితీతో ఆగిన అభివృద్ధి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సంపేట ఎమ్మెల్యే ఏడాదిగా నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి తెచ్చిన నిధులు గుండు సున్నా అని పెద్ది ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు తేగా వాటి టెండర్లు రద్దు చేశారన్నారు. ఆయనే కాంట్రాక్టర్‌గా అవతారమెత్తి కొత్త టెండర్లు వేసి అవే నిధులతో అభివృద్ధి పనులు చూపుతున్నారని తెలిపారు. టీయూఎఫ్ఐడీసీ నిధులపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించకపోవడం విడ్డూరమన్నారు. టీయూఎఫ్ఐడీసీ నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పే ధైర్యం కాంగ్రెస్ నేతలకు ఉందా? అని ప్రశ్నించారు. రూ.6కోట్లతో నర్సంపేట మున్సిపాలిటీలో పాకాల ఆడిటోరియాన్ని నిర్మిస్తే ఎందుకు ప్రారంభించడం లేదన్నారు. మరో రూ.6కోట్లతో మున్సిపాలిటీలో ఇంటిగ్రేటేడ్ మార్కెట్ మంజూరు చేస్తే ఎందుకు పూర్తి చేయడం లేదో ప్రజలకు తెలియజేయాలని కోరారు. సీఎం, ఎమ్మెల్యే మధ్య చిల్లర పంచాయితీతో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోయిందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు నాగెళ్లి వెంకటనారాయణగౌడ్, నామాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, రాయిడి రవీందర్‌రెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, వేములపల్లి ప్రకాశ్‌రావు, బండి రమేశ్, మండల శ్రీనివాస్, వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, రాయిడి దుశ్యంత్‌రెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

పోలీసుల నిర్బంధంలో బీఆర్ఎస్ నాయకులు

కరీమాబాద్, డిసెంబర్ 20: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమంగా కేసు పెట్టినందుకు నిరసన చేపడతారని 43వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు మామునూరు పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో భూంపెల్లి జయశంకర్, వంగపురి సదానందం, యాడాల జగపతి, జోరిక సదానందం, గొల్లపెల్లి వీరస్వామి, ఉసిల్ల కిరణ్, తేలు రాకేశ్, మహ్మద్‌గౌస్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నర్సంపేట, డిసెంబర్ 20: పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ విజయ్‌భాస్కర్‌రావు తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోలీసులకు నాటు వైద్యుడి అప్పగింత

నర్సంపేట, డిసెంబర్ 20: నాటువైద్యుడిని పోలీసులకు అప్పగించిన ఘటన మండలంలోని నాగుర్లపల్లిలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన జన్ను సంపూర్ణ - ఎల్లయ్య దంపతులకు 20ఏళ్లుగా పిల్లలు పుట్టలేదు. దీంతో వారు పలు ఆస్పత్రుల్లో వైద్య చికిత్సలు చేయించుకున్నప్పటికీ ప్రయోజనం లేదు. ఈవిషయాన్ని తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ గుంటూర్‌కు చెందిన రమణ శుక్రవారం గ్రామానికి వచ్చాడు. సంపూర్ణకు ఆక్యుపంక్చర్ విధానంలో నాటు వైద్యం చేస్తుండగా ఆమె అస్వస్థతకు గురై కింద పడింది. స్థానికులు గమనించి అతడిని పట్టుకొని నిలదీశారు. పోలీసులకు సమాచారం అందించగా చేరుకొని అదుపులోకి తీసుకున్నారు.

సర్వే ల్యాండ్ రికార్డ్ కార్యవర్గం ఎన్నిక

ఖిలావరంగల్, డిసెంబర్ 20: తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్ జిల్లా కార్యవర్గాన్ని వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీ సందీప్, కార్యదర్శిగా కే వీరస్వామి, కోశాధికారిగా కుశాల్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా జీ సదయ్య, జీ గీత, సహాయకార్యదర్శిగా ఎస్ రాజిరెడ్డి, ఈ రజిత, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కే భాస్కర్, ప్రచార కార్యదర్శిగా ఆర్ సరస్వతి, కార్యవర్గ సభ్యులుగా జీ విద్యశ్రీ, శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజి వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, ఎన్నికల అధికారి ఎర్ర ప్రగడ పాల్గొన్నారు.

జూనియర్ అకౌంట్ ఆఫీసర్‌గా అజయ్‌కుమార్

నర్సంపేట, డిసెంబర్ 20: నర్సంపేట మున్సిపల్ జూనియర్ అకౌంట్ ఆఫీసర్‌గా కొంకీస అజయ్‌కుమార్ శుక్రవారం విధుల్లో చేరారు. మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అజయ్‌కుమార్‌ను పలువురు మున్సిపల్ అధికారులు అభినందించారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

పోచమ్మమైదాన్, డిసెంబర్ 20: వరంగల్ 21వ డివిజన్ కాశీబుగ్గలోని టీఆర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని సీడీపీవో విద్య, సూపర్‌వైజర్ వెంకటేశ్వరీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు అంగన్‌వాడీలో ఉన్న పిల్లల బరువు, ఎత్తు చూశారు. పిల్లలకు అందిస్తున్న పాలు, గుడ్లతోపాటు రిజిష్టర్లను పరిశీలించారు. ఎల్‌బీ నగర్-1 అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు ఎం.కవిత, టి.మంజుభార్గవి పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులకు టీచర్ల మద్దతు

సంగెం, డిసెంబర్ 20: సమగ్ర శిక్షా ఉద్యోగులకు సంగెం, పర్వతగిరి మండలాల ప్రభుత్వ ఉపాధ్యాయులు మద్దతు ప్రకటించారు. సంగెం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బయోసైన్స్ స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ జరిగింది. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి ఏస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపారు.

అరుణాచలానికి స్పెషల్ బస్సు ప్రారంభం

ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులను సన్మానిస్తున్న నర్సంపేట డీఎం ప్రసూనలక్ష్మి

నర్సంపేట, డిసెంబర్ 20: ఆర్టీసీ నర్సంపేట డిపో నుంచి అరుణాచలానికి స్పెషల్ బస్సును డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ 36సీట్లు గల సూపర్ లగ్జరీ బస్సు నర్సంపేట నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ బస్సు శుక్రవారం సాయంత్రం నర్సంపేట నుంచి బయల్దేరి శనివారం ఉదయం కాణిపాకం, వేలూరు గోల్డెన్‌టెంపుల్ తర్వాత అరుణాచలం చేరుకొని గిరి ప్రదక్షిణ అనంతరం తిరుగు ప్రయాణంలో జోగులాంబ అమ్మవారు, బీచుపల్లి అంజనేయ టెంపుల్ దర్శనం ఉంటాయని వివరించారు. సోమవారం సాయంత్రం నర్సంపేటకు చేరుకుంటుందని పేర్కొన్నారు.

ప్రయాణికులకు సన్మానం

దుగ్గొండి మండలం లక్ష్మీపురానికి చెందిన వేముల మోహన్‌రెడ్డి, ఖానాపురం మండలం అయోధ్యనగర్‌కు చెందిన ఎర్ర కోమల రెగ్యూలర్‌గా ఆర్టీసీ ప్రయాణిస్తుండగా డిపో మేనేజర్ కే.ప్రసూనలక్ష్మి శుక్రవారం స్థానిక బస్టాండ్‌లో పూలమాలలు, శాలువా కప్పి సన్మానించారు. వివిధ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు డీఎంతోపాటు ఆర్టీసీ అధికారులు గులాబీ పూలు అందించారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, అసిస్టెంట్ ఇంజినీర్ ప్రభాకర్, నారాయణ ఉన్నారు.

నిర్వాసితులందరికీ న్యాయం చేసేందుకు కృషి


భూముల వివరాలు తెలుసుకుంటున్న ఆర్‌డీవో

రాయపర్తి, డిసెంబర్ 20: మండలంలోని మైలారం రిజర్వాయర్ నిర్మాణ సమయంలో భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులందరికీ న్యాయం చేసేందుకు కృషిచేస్తున్నట్లు వరంగల్ ఆర్‌డీవో కె.సత్యపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని శివరామపురంలో (ఆర్అండ్ఆర్ కాలనీ) మండలంలోని మొరిపిరాలకు చెందిన నిర్వాసితులు తమకు న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్‌ను ఆశ్రయించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కాలనీలో అందుబాటులో ఉన్న సుమారు 6 ఎకరాలు ఇళ్ల నిర్మాణాల కోసం పరిశీలించినట్లు చెప్పారు. నిర్వాసితులతో మాట్లాడటంతోపాటు భూముల వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు పేర్కొన్నారు. తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ గంకిడి శ్రీనివాస్‌రెడ్డి, గిర్దావర్‌లు కొయ్యాడ చంద్రమోహన్, తోట సంధ్యారాణి, కార్యాలయ ఉద్యోగులు కిరణ్మయి, మురళీనాయక్, శ్రావణ్‌కుమార్, నర్సయ్య, మహ్మద్ అంకూస్ సమావేశమై చర్చించారు.

ఆటో కార్మికుల ముందస్తు అరెస్ట్‌లు

నర్సంపేట/ దుగ్గొండి, డిసెంబర్ 20: అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారనే సమాచారంతో శుక్రవారం తెల్లవారుజామున ఆటో కార్మికులను ముందస్తు అరెస్ట్ చేశారు. పోలీస్ స్టేషన్‌కు తరలించి నిర్బంధించారు. బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ఆధ్వర్యంలో నాయకులు నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో ఉన్న ఆటో కార్మికులకు సంఘీభావం తెలిపారు. మహాలక్ష్మి పథకంతో వారి జీవితాలు రోడ్డున పడ్డాయని, అరెస్ట్ చేసిన ఆటో కార్మికులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంగా 28 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యకు పాల్పడిన ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆటో కార్మికులకు జీవన భృతి కింద రూ.12వేలు అందించాలని కోరారు. హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ ఉన్నారు. అరెస్ట్ అయిన వారిలో నర్సంపేట నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీను, గౌరవ సలహాదారు పెండెం వెంకటేశ్వర్లు, మాధన్నపేట అడ్డా అధ్యక్షుడు నర్సయ్య, ఆటోడ్రైవర్లు కరుణాకర్, సాయి, ప్రేమ్ ఉన్నారు. దుగ్గొండిలో టాడు మండల అధ్యక్షుడు బూర రామకృష్ణను అరెస్ట్ చేయడంపై ఆటో యునియన్ జాక్ జిల్లా నాయకుడు మోడెం విద్యాసాగర్ ఖండించారు. టాడు, జాక్ నాయకులు పోగాకు దేవేందర్, గణేశ్, కౌడగాని బాబురావు, ప్రకాశ్, రవికుమార్, సాంబమూర్తి పాల్గొన్నారు.

దుగ్గొండి: ఆటో కార్మికులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నర్సంపేటలో సంఘీభావం తెలుపుతున్న బీఆర్‌టీయూ జిల్లా నాయకులు, ఆటోకార్మికుల అరెస్టు

ఆటో బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

వర్ధన్నపేట, డిసెంబర్ 20: మండల కేంద్ర శివారులో వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై మితిమీరిన వేగంతో వస్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో ఆటోలో ఉన్న వర్ధన్నపేటకు చెందిన హనుమకొండ సునీల్‌కుమార్, బాబుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స కోసం దవాఖానకు తరలించినట్లు పేర్కొన్నారు.

కేజీబీవీలో దుప్పట్లు పంపిణీ

నెక్కొండ, డిసెంబర్ 20: మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం ఎంఈవో రత్నమాల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మెనూ విధిగా అమలు చేయాలన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గంగా మహేశ్వరీ, ఉపాధ్యాయురాలు సరిత పాల్గొన్నారు.

అజంజాహి మిల్లు స్మారక మ్యూజియం ఏర్పాటు చేయాలి

కాశీబుగ్గ, డిసెంబర్ 20: అజంజాహి మిల్లు స్మారక మ్యూజియం ఏర్పాటు చేయాలని సామాజిక సేవకుడు మండల పరశురాములు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. అజంజాహి మిల్లు 1934లో వరంగల్‌లో స్థాపించి సుమారు 5వేల మంది సిబ్బందితోపాటు ఇతర కార్మికులకు ఉపాధి కల్పించినట్లు తెలిపారు. ఆ మిల్లు జ్ఞాపకాలు మరిచిపోకుండా మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు.

తిమ్మాపురంలో పశు చికిత్స శిబిరం

సంగెం, డిసెంబర్ 20: మండలంలోని తిమ్మాపురంలో శుక్రవారం పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడదూడలు పుట్టే లింగనిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ పశువైద్యశాలల్లో గోపాలమిత్రల వద్ద అందుబాటులో ఉందని డాక్టర్ వల్లె రాజు తెలిపారు. పాడి రైతులు వినియోగించుకోవాలన్నారు. గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎం.అనిల్, గోపాలమిత్రలు బాబు, వీరేషం, రాజు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల నిర్వహణకు ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందజేస్తున్న సాంబరెడ్డి - మంజుల దంపతులు

గీసుగొండ, డిసెంబర్ 20: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో వచ్చే నెల 8వ తేదీ నుంచి జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల నిర్వహణకు స్థానికులైన ఏనుగుల సాంబరెడ్డి - మంజుల దంపతులు రూ.50వేలు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంబాబుకు అందజేశారు. పోటీల్లో పాల్గొనేందుకు వచ్చేవారి భోజనం, ఇతరాల నిర్వహణకు ఆర్థికసాయం అందజేశామన్నారు. సెక్రటరీ స్వప్న, సలహాదారు అరుణా రామ్మూర్తి పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కరీమాబాద్, డిసెంబర్ 20: భారత వాతావరణ శాఖ 150వ ఫౌండేషన్‌ను పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో కివీ పాఠశాల విద్యార్థి రాచర్ల లక్ష్మీప్రసన్న రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దాసి సతీష్‌మూర్తి తెలిపారు. శుక్రవారం ఎస్ఆర్ఆర్ తోటలోని పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్ దాసి రజని పాల్గొన్నారు.

గౌతమ్‌కు ఘనసన్మానం

గౌతమ్‌యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ, డిసెంబర్ 20: నగరంలోని 3వ డివిజన్ పైడిపల్లికి చెందిన ఎల్లావుల గౌతమ్ యాదవ్ బెహరాన్ దేశంలో ఇండియా తరపున ప్రపంచ చాంపియన్‌షిప్ బంగారు పతకం సాధించడం అభినందనీయమని గ్రామైక్య సంఘం ప్రతినిధులు అన్నారు. శుక్రవారం పైడిపల్లిలోని అత